




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శనివారం 4 జులై 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2







## పేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందించడానికే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు





భానుపురి/ గరిడేపల్లి

గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు నాణ్యమైన ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ బోర్డింగ్ విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల డ ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో రూ 250 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడుతూ హుజుర్నగర్ నియోజకవర్గంలోని కొన్ని వేల మంది గ్రామీణ స్థాయి పిల్లలకు ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ స్టాండర్డ్ బోర్డింగ్ హాస్టల్ సదుపాయంతో విద్యను అందించడానికి రూ. 250 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 2,500 మందివి ద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకో వడానికి అన్ని వసతులు ఈ స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగినదని గుత్తందారులు, ఇంజనీర్లు నిరంతరం పనులు చేస్తున్నారని, అట్టి పనులు పరిశీలించడానికి ఇక్కడికి వచ్చానని వచ్చే సంవత్సరం 2027 నాటికి పనులు పూర్తయి, 2027 అకాడమిక్ సంవత్సరంలో క్లాసులు ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. సమావేశంలో హుజుర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఇంచార్జ తాసిల్దార్ స్రవంతి, ఆర్ అండ్ బి ఎస్సి సీతారామయ్య, గుతేదారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.






## స్టేట్ సెకండ్ మార్క్ సాధించిన జయ స్కూల్ విద్యార్థిని దేవిప్రియ

భానుపురి /సూర్యాపేట టౌన్




పదవతరగతి పరీక్ష ఫలితాలలో జయ స్కూల్ మరో విద్యార్థిని దేవిప్రియ రివాల్యుయేషన్ నందు స్టేట్ సెకండ్ మార్క్ 596 మార్కులు సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు.దేవిప్రియ గతంలో 594 మార్కులు పొందగా రివాల్యుయేషన్ నందు 2 మార్కులు కలవగా మొత్తం 596 మార్కులు సాధించడం జరిగింది. దేవిప్రియతో పాటు జయ స్కూల్ విద్యార్థిని డి. రిత్విక 596 మార్కులు సాధించడం జరిగింది జయ స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులు స్టేట్ సెకండ్ మార్క్ 596 సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.జయ స్కూల్ నందు జరిగే పటిష్ఠమైన ప్రణాళిక ప్రోగ్రామ్ ద్వారా ఈ అద్భుత ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా స్టేట్ సెకండ్ మార్క్ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ జయవేణుగోపాల్ మరియు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.

## నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన వస్తువులు మెరుగైన సేవలు అందించాలి







భానుపురి/సూర్యాపేట టౌన్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన వస్తువులతో పాటు మెరుగైన సేవలు అందించినప్పుడే వ్యాపారంలో మంచి గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, ఏఐసీసీ నాయకులు రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మమత రెస్టారెంట్ ప్రక్కన ఇమ్మడి సందీప్, సాయి ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ గిఫ్ట్ ఆర్టికల్ దుకాణాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ యువత ఉద్యోగముల కొరకు ఆశించ కుండా స్వయం ప్రతి పత్తి పై ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, ఎలిమినేట్ అభినయ్, ఫరూక్ ,రాచకొండ శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోమ ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి రమేష్, కక్కిరేణి ప్రసాద్, బొమ్మిడి అశోక్, దోగుపర్తి ప్రవీణ్,కందిబండ ఉమామహేశ్వర రావు, బెలిదే శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ పోరాటానికి శంఖారావం: వట్టే జానయ్య యాదవ్

భానుపురి /భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అసలు పోరాటం రాజ్యాధికారం కోసం జరుగుతున్న పోరాటమేనని, ఆ పోరాటానికి చారిత్రక ఆరంభంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఈ నెల 5న భువనగిరిలో “సామాజిక న్యాయ సమరభేరి” బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సభ నిర్వహణ బాధ్యులు వట్టే జానయ్య యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “భూమి కోసం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగింది... అస్తిత్వం కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగింది... ఇప్పుడు అధికారం కోసం సామాజిక తెలంగాణ ఉద్యమం ప్రారంభమవుతోంది” అని అన్నారు. భువనగిరి గడ్డపై అమర గాయని బెల్లి లలిత త్యాగస్ఫూర్తికి, సూర్యాపేటకు చెందిన అమరుడు మారోజు వీరన్న పోరాట వారసత్వానికి, తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో అమరవీరుల త్యాగాలకు సాక్షిగా సామాజిక తెలంగాణ ఉద్యమానికి ఇదే నాంది పలుకుతున్నామని ఆయన పేర్కొన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ వంటి బడుగు బలహీన వర్గాల నాయకులు తమ రక్తాన్ని ధారపోసి భూమి కోసం పోరాడారని, ఆ పోరాటం భూస్వామ్య వ్యవస్థకు సవాల్ విసిరి పీడిత ప్రజలకు విముక్తి మార్గాన్ని చూపిందని అన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ ఆచారితో పాటు వేలాది మంది యువకులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఆత్మబలిదానాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావానికి సిద్ధాంత దిక్సూచిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ కూడా బడుగు బలహీన వర్గాల నుంచే ఎదిగిన మహానేత అని పేర్కొంటూ, ఆయన చూపిన సామాజిక న్యాయ మార్గంలోనే ఇప్పుడు సామాజిక తెలంగాణ నిర్మాణ యాత్ర ప్రారంభమవుతోందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా, ప్రజాస్వామ్యం పేరుతో బడుగు బలహీన వర్గాలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే ఉపయోగించారని విమర్శించారు. దేశ సంపదను సృష్టించే శ్రమజీవులు అధికారానికి మాత్రం దూరంగా ఉంచబడ్డారని, ఈ అన్యాయానికి ముగింపు పలికే సమయం వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న రాజకీయ, సామాజిక సమానత్వాన్ని సాధించాలంటే జనాభాకు తగిన అధికార వాటా తప్పనిసరిగా రావాలని, అదే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉద్యమ లక్ష్యమని స్పష్టం చేశారు. భువనగిరి సభ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ఈ సభపై విశేష చర్చ జరుగుతోందని చెప్పారు. తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బడుగు, బలహీన, బహుజన వర్గాల ప్రజలందరూ ఈ సభకు భారీ సంఖ్యలో హాజరై “ఆత్మగౌరవం కోసం... అధికారంలో వాటా కోసం... సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం. ” తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. “భూమి కోసం పోరాడిన వీర తెలంగాణకు వారసులం... అస్తిత్వం కోసం సాధించుకున్న ప్రత్యేక తెలంగాణకు సంరక్షకులం. ఇప్పుడు అధికారం కోసం సామాజిక తెలంగాణను నిర్మించడం మన చారిత్రక బాధ్యత” అని వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేములవాడ మదనమోహన్ చారి, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్,జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతకింది ఉష రాణి,కోట్ల వాసు దేవ్, మీనా, శాలిని సౌభాగ్య, వెంకటేశ్వర్లు, బిక్షపతి,నగేష్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులుగా చింతా కరుణాకర్ దంపతులు



భానుపురి

అమెరికాలోని ILLNOOIS chatham ప్రాంతంలో వనపర్తి జిల్లా శ్రీ వాసవి సేవా సమితి ఉపాధ్యక్షులు చింత కర్ణాకర్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి సేవా సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఉప్పు హరీశ్ నీలిమ దంపతులను నియమించినట్లు ఆ సమితి జాతీయ అధ్యక్షుడు డా.పూరి సురేష్ శెట్టి తెలిపారు. విదేశాలలో శ్రీ వాసవి సేవా సమితి స్థాపించినందుకు తెలంగాణ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ ప్రవీణ్, కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

# స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల శంకుస్థాపన

భానుపురి/సూర్యాపేట టౌన్

పట్టణ ప్రగతిలో భాగంగా శుక్రవారం సద్దుల చెరువు వెనుక అలుగు ప్రాంతంలో 8 కోట్ల 57 లక్షల వ్యయంతో నిర్మాణం చేసే ప్రతిష్టాత్మకమైన స్టమ్ వాటర్ డ్రైన్ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సద్దల చెరువు వెనుక గల ఎస్.ఆర్.ఎన్ ఫంక్షన్ హాల్ నుండి ఎస్వి డిగ్రీ కాలేజ్ పక్క నుండి కొత్త ఎస్.పి. ఆఫీస్ కు వెళ్లే దారి వరకు గల నాలా నందు స్టమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం యుఐ డిఎఫ్ నిధులతో నిర్మాణం చేయను న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా దశలవారీగా సూర్యాపేట పట్టణంలో అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. వర్షాకాలంలో పట్టణంలో కాలనీలో వరదనీరు రాకుండా డ్రైనేజీలలో వ్యర్థాలను తొలగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, కొణతం రాజేష్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, కుంభం రాజేందర్, కక్కిరేణి



శ్రీనివాస్, బైరు వెంకన్న, అనంతుల యాదగిరి, టిపివో సోమయ్య, ఎ ఇ వరుణ్, శానిటరి బండారు వెంకన్న, రాచకొండ శ్రీనివాస్, నరేందర్ ఇన్స్పెక్టర్ యాదగిరి, గౌసుద్దిన్, ఎస్ ఎస్ ఆర్ నాయుడు, బైరు దుర్గయ్య, మున్సిపల్ ఇ ఇ కిరణ్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణ అధ్యక్షులుగా వెలుగు వెంకన్న

భానుపురి/ సూర్యాపేట టౌన్



కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న నియామకమయ్యారు. 2000 సంవత్సరంలో పెద్దిరెడ్డి రాజా ఆధ్వర్యంలో టీడీపీలో పనిచేసిన ఆయన 2016 నుంచి పటేల్ రమేష్ రెడ్డితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. 2014లో టీడీపీ పట్టణ కార్యదర్శి పని చేశారు. 2014లో టీడీపీ పార్టీ తరఫున ఆయన సతీమణి వెలుగు సంతోషి కౌన్సిలర్‌గా గెలుపొందారు. 2017లో పటేల్ రమేష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019, 2026 సంవత్సరంలో 48వ వార్డు కౌన్సిలర్ గా రెండుసార్లు గెలుపొందారు. 2014లో చైర్మన్ పదవి అవకాశం కోల్పోయారు. 2026లో వైస్ చైర్మన్ పదవి ఆశించినా దక్కలేదు. శుక్రవారం పట్టణ పార్టీ అధ్యక్షులుగా నియామకం కావడంతో ఆయన అభిమానులు సంబురాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెలుగు వెంకన్న మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులుగా తన నియామకానికి సహకరించిన పట్ల సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ నాయకులు సర్వోత్తమ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల అధ్యక్షునిగా కోతి గోపాల్ రెడ్డి

భానుపురి /సూర్యాపేట టౌన్



కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులుగా సూర్యాపేట మండలం కాసరబాద సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి రెండవ సారి నియమితులయ్యారు. ఈయన 2019లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, 2021, 2026లో మండల అధ్యక్షులుగా నియామకమయ్యారు. రెండు సార్లు కాసరబాద గ్రామానికి ఉప సర్పంచ్‌గా, ప్రస్తుతం సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య సంఘం సంయుక్త కార్యదర్శి గా చల్లా సత్యనారాయణ నియామకం

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం సంయుక్త కార్యదర్శి గా చల్లా సత్యనారాయణ నియామకం అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు నియామక పత్రాన్ని అందజేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు నా వంతుగా కృషి చేస్తానని చల్లా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ ప్రవీణ్ కుమార్, గోపారపు రాజు, బెల్లీదే శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి నాఖాబందీ






భానుపురి/సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలో పోలీసులు గురువారం రాత్రి సమయంలో ఆకస్మికంగా జిల్లా కేంద్రాన్ని నాఖాబందీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్ అధ్వర్యంలో, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య పర్యవేక్షణలో ప్రధాన జంక్షన్లు, పట్టణం లోకి వచ్చిపోయే అన్ని మార్గాలూ మొత్తం 15 ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాలతో భద్రత రక్షణ చర్యల్లో భాగంగా తనిఖీలు చేశాము, ఈ తనిఖీల్లో 100 కు పైగా పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించారు. తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను ఆపి వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, బీమా, అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. 70 కి పైగా ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 4 ఇతర అవహనాలు సీజ్ చేయడం జరిగినది అన్నారు. నేరాల నియంత్రణ, అనుమానితుల కదలికలపై నిఘా, చోరీ వాహనాల గుర్తింపు, అక్రమ రవాణాను అరికట్టడం లక్ష్యంగా ఈ నాకాబందీ చేపట్టినట్లు డిఎస్పీ తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీల ద్వారా ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, ప్రమాదాలు నిర్మూలించడం లక్ష్యం అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యం చేసుకోవాలని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీఎస్పీ ప్రసన్నకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, నాగారం సిఐ నాగేశ్వరావు, తుంగతుర్తి సిఐ ఉపేందర్ రావు, డివిజన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

# పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి






భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి.ఆనంద్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయిలో పోలీసు అధికారుల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల స్థితిగతులు అంతర్జాల నమోదు, సిసిటివి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, ఈ-సాక్ష పోర్టల్ సద్వినియోగం, ఇంటి వద్ద నుండి కేసుల నమోదు, డయల్ 100 కాల్స్ పై పోలీసు స్పందన, పిర్యాదుల పట్ల పోలీసు సేవలు, కేసుల్లో నేరస్థులకు శిక్షల అమలు, కోర్టు అధికారులతో సమన్వయం, పోలీసు విధులు నిర్వహణ మొదలగు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పని చేయాలని అన్నారు, కేసుల్లో పురోగతి ప్రతి అంశాన్ని అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు, కేసులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పోలీసు సేవలను వేగంగా అందించాలని అన్నారు. డయల్ 100 పిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పోలీసు విధులు నిర్వహణ డయల్ 100 పై స్పందన, బ్లూ కో, పెట్రో కార్ విధులు, కేసుల స్థితిగతుల అంతర్జాల నమోదులో, ఈ-సాక్షి పని తీరు మొదలగు అంశాల్లో అమలు చేస్తున్న ప్రణాళిక గురించి ఎస్పి నరసింహ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటుగా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ రవి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఐటి కోర్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది, కమాండ్ అండ్ కంట్రోల్ రూం సిబ్బంది ఉన్నారు.

# ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

ఆర్య వైశ్యలందరూ ఐక్యం గా ఉండాలని సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఇటీవల రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో వివిధ పదవులు పొందిన సూర్యాపేట పట్టణానికి చెందిన నాయకులను, డాక్టర్స్ డే సందర్భంగా ఆర్యవైశ్య డాక్టర్లను నాయకులు కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో గీత మందిరం లో సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పదవులు పొందిన నాయకులు బండారు రాజా, బొమ్మిడి లక్ష్మీనారాయణ, చల్లా లక్ష్మీకాంత్, మంచాల రంగయ్య, తాటికొండ సీతయ్య, మహిళా నాయకురాలు కలకోట అనిత, తోట కమల, పోతుగంటి సునీత, దేవరశెట్టి ఉమారాణి లను వైద్యులు దేవరశెట్టి దినేష్, బండారు సుమ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు శ్రీనివాసరావు, గుండా శ్రీధర్, వంగవేటి రమేష్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త,గుండా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.